క్లుప్తంగా

నేడు మండల మీట్

ఓజిలి: మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రజనీకాంత్ బుధవారం తెలిపారు. మండల మీట్‌కు అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

కండలేరులో 15.075 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారం నాటికి 15.075 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగ కాలువకు 850 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 10, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 50, లోలెవల్ స్లూయిజ్‌కు130, క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు ఆయన వివరించారు.

సమస్యల పరిష్కారానికి కృషి



సభ్యత్వ నమోదులో నేతలు

నాయుడుపేట: సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తామని ఏపీటీఎఫ్ యూనియన్ ఉపాధ్యాయులకు తెలిపింది. మండలంలో ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం గొట్టిప్రోలు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల, పూడేరు, స్నేహపురి కాలనీ, అరవపెరిమిడి, గొర్రపల్లిగుంట, విన్నమాల, జువ్వలపాళెం, ఎల్‌ఏ సాగరం, ఉర్దూ పాఠశాలలతోపాటు పలు పాఠశాలల్లోని ఉపాధ్యాయులను కలిశారు. ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి బాలసుబ్రమణ్యం, మండల అధ్యక్షుడు సీహెచ్ అల్లెయ్య, చంద్రశేఖర్ బాబు, కె.క్రిష్ణ, రాజేష్, ఆనంద్ పాల్గొన్నారు.

రీసర్వేపై అవగాహన సదస్సు

దొరవారిసత్రం: ఏకొల్లు గ్రామ సచివాలయంలో బుధవారం రీసర్వేపై స్థానిక తహసీల్దార్ గోపినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఏకొల్లు రెవెన్యూ పరిధిలోని వెంగమాంబపురం ప్రాంతంలోని భూములను రీసర్వే చేశామని తహసీల్దార్ తెలిపారు. రీసర్వే డీటీ ఆదిశేషయ్య, వీఆర్వో స్పందన, పంచాయతీ కార్యదర్శి రామయ్య పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై తనిఖీలు



ఓటరు జాబితాను తనిఖీ చేస్తున్న సతీష్

వాకాడు: మండలంలోని ఓటరు జాబితాపై బుధవారం అధికారులు తనిఖీలు చేపట్టారు. తిరుపతి మైక్రో ఇరిగేషన్ అధికారి సతీష్ స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి వాకాడు పంచాయతీలో ఓటరు జాబితా ఆధారంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను పరిశీలించారు. తహసీల్దార్ నరసింహరావు, డీటీ సారంగపాణి, ఆర్ఐ సెల్వరాజ్ ఉన్నారు.

రెండు జేసీబీల పట్టివేత

సైదాపురం: మండలంలోని తోచాం అటవీ భూముల్లో అక్రమంగా ఖనిజ సంపదను తీస్తుండగా రెండు జేసీబీలను మంగళవారం రాత్రి స్వాధీనం చేసుకున్నట్లు నెల్లూరు అటవీ శాఖ రేంజర్ మాల్యాద్రి తెలిపారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తోచాం గ్రామంలోని అటవీ భూములను ఆక్రమించుకునేందుకు ఒక జేసీబీ తవ్వకాలు సాగిస్తుండగా మరో జేసీబీ ఖనిజ సంపద కోసం తవ్వకాలను సాగిస్తుండగా పట్టుకున్నట్లు ఆయన చెప్పారు.

జగనన్న పథకాలతో ఇంటింటికి లబ్ధి



జయంపులో పథకాలను వివరిస్తున్న నేదురుమల్లి



వెంకటగిరి: పథకాలపై అవగాహన కల్పిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

● నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలతో గడప గడపకు లబ్ధి జరుగుతోందని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని 21వ వార్డులో బుధవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. నేదురుమల్లికి స్థానిక నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి బుక్‌లెట్లు అందజేశారు. నేదురుమల్లి మాట్లాడుతూ నవరత్నాల పేరుతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా పరిపాలన సాగుతోందని తెలిపారు. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా పరిపాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. వార్డు కౌన్సిలర్ జి ఢిల్లీబాబు, పూజారి లక్ష్మి, వైఎస్ చైర్మన్ ఉమామహేశ్వరి, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి హరికృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షులు నాగయ్య, జి శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ పులి ప్రసాద్‌రెడ్డి, నేతలు గౌష్‌బాషా, తాజ్‌ద్దీన్, మునిరాజా, మునిబాబు, చీరాలరెడ్డి పాల్గొన్నారు.

చెస్ పోటీల కరపత్రాల ఆవిష్కరణ..

ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్, వినయ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన వెంకటగిరిలో నిర్వహించనున్న చెస్ టోర్నమెంట్ పోటీల కరపత్రాలను నేదురుమల్లి బుధవారం ఆవిష్కరించారు. నిర్వాహకులు వినయ్ పాల్గొన్నారు.

జన సంక్షేమమే జగనన్న లక్ష్యం

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): జనసంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యంగా సంక్షేమపాలన అందిస్తున్నట్లు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని జయంపు గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక నేతలు నేదురుమల్లికి ఘనస్వాగతం పలికారు. జయంపు దళితవాడ, గిరిజన కాలనీలో నేదురుమల్లి ఇంటింటికి వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించారు. నేదురుమల్లి మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, జయంపు పీఏసీఎస్ అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి, సర్పంచ్ సిద్దయ్య, మండల కన్వీనర్ వెంకటసుబ్బయ్య, నేతలు వెందోటి హరికృష్ణారెడ్డి, గున్నంరెడ్డి భాస్కర్‌రెడ్డి, దేవికాచౌదరి, రామతులసి, అల్లంశేఖర్, రంగనాథం, సురేష్, గణేష్‌రెడ్డి, పేజీరాజ్ పాల్గొన్నారు.

స్వచ్ఛమైన గాలిని భావితరాలకు అందించాలి



గూడూరు ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

● నాభూమి–నాదేశంలో ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరురూరల్: ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నాభూమి– నాదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. గూడూరులోని ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన నాభూమి– నాదేశం కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా నాభూమి– నాదేశం కార్యక్రమం చేపట్టారన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి మట్టిని తీసుకొచ్చి ఒకే చోట పెట్టడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు, సారవంతమైన నేలను భావితరాలకు అందించి భూమి తల్లిని కాపాడుకోవాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సందేశమిచ్చారన్నారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఎంపీపీ బూదూరు గురవయ్య, జెడ్పీటీసీ సభ్యులు మన్నెం శీనయ్య, వెంకటయ్య, డ్వామా ఏపీడీ వరప్రసాద్, ఎంపీడీఓలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

వార్డు సభ్యురాలికి సత్కారం...

పంచాయతీ ఉప ఎన్నికల్లో కోట మండలం కేశవరం పంచాయతీలో వార్డు ఎన్నికలో గెలుపొందిన వైఎస్సార్‌సీపీ మద్దతుదారు అభ్యర్థి ఉల్లిపాయల పుల్లమ్మను బుధవారం ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు శాలువాతో సత్కరించారు. గెలుపునకు కృషిచేసిన నేత గురుస్వామిని అభినందించారు.

సీసీరోడ్లు ప్రారంభం..

గూడూరు రెండో పట్టణ పరిధిలోని న్యూ ఇందిరానగర్‌లో నిర్మించిన 4 సీసీ రోడ్లను బుధవారం ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ శ్రీహరి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టించడం ఖాయం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

– ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేటటౌన్: రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. నాయుడుపేట ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఉపఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీ విజయకేతనం ఎగురవేసిందన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ వన్ సైడ్ వార్‌గా నడుస్తోందన్నారు. అయితే టీడీపీ నేతలు అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నట్లు ఎద్దేవా చేశారు. టీడీపీకి చెందిన గల్లా జయదేవ్ లాంటి నాయకులు సైతం లోకేష్ పాదయాత్ర శుద్ధదండగ అంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబుకు మంత్రి పెద్దిరెడ్డి సారథ్యంలో ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కె.దీపిక, వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, నేతలు కె.మాధవరెడ్డి, కె.చెంచయ్య, జి, సిద్దయ్య, పి.హరినాథ్‌రెడ్డి, కె.జయ రామయ్య, సి.కుమార్, డి రవి, చంద్రారెడ్డి, రాహుల్ పాల్గొన్నారు.

పరామర్శ

పెళ్లకూరు: సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య బుధవారం వైఎస్సార్‌సీపీ నేత ఓడూరు కస్తూరిరెడ్డి(67) కుటుంబసభ్యులను పరామర్శించారు. కస్తూరిరెడ్డి అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇటీవల మృతిచెందాడు. దీంతో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పెన్నేపల్లి గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన కస్తూరిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కస్తూరిరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు.

నేడు తీర్థం ఆరాధన మహోత్సవం

దక్కిలి: మండలంలోని దగ్గవోలు గ్రామంలో ఉన్న తీర్థం వెంకయ్యస్వామి ఆలయంలో 26 ఏళ్లుగా ప్రతిఏటా క్రమం తప్పకుండా ఆరాధనోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. గురువారం తీర్థం వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు రమణానందస్వామి ఏర్పాటు చేస్తున్నారు.

ఇస్రో శాస్త్రవేత్తలకు విద్యార్థుల శుభాకాంక్షలు



చంద్రయాన్-3 అక్షరాలతో కూర్చుని త్రివర్ణ పతాకాన్ని చూపుతూ శుభాకాంక్షలు



చంద్రయాన్ ఆకృతిలో విద్యార్థులు

గూడూరురూరల్: స్థానిక వీఎస్ఆర్ పాఠశాలలో బుధవారం ఇస్రో శాస్త్రవేత్తలు పంపిన చంద్రయాన్-3 చంద్రునిపై ల్యాండర్ చేరుకుని విజయాన్ని సాధించాలని కోరుతూ పాఠశాల విద్యార్థులు త్రివర్ణ పతాకాలను ఎగురవేస్తూ చంద్రయాన్-3 ఆకారంలో కూర్చుని ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ బాలకృష్ణంరాజు, కరస్పాండెంట్ అన్నపూర్ణ, ప్రిన్సిపల్ శాంతకుమార్ పాల్గొన్నారు.

చంద్రయాన్–3 సక్సెస్‌పై సెల్యూట్

చిల్లకూరు: ప్రపంచ దేశాలు భారత్ దేశం వైపు చూసేలా చేసిన భారత దేశ శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తూ చింతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చంద్రయాన్–3 సక్సెస్‌కు భూమి నుంచి చంద్ర మండలానికి రాకెట్‌ను పంపేలా చంద్రుడు, భూమి, రాకెట్ ఆకృతితో కూర్చుని అబ్బురపరిచారు.

మాతా పరమేశ్వరి కొలుపు ఉత్సవాలు ప్రారంభం



శాకాంబరి అలంకరణలో మాతా పరమేశ్వరి

నాయుడుపేటటౌన్: పట్టణంలోని అగ్రహారపేట అరుంధతీయ వాడలోని మాతా పరమేశ్వరి ఆలయం వద్ద అమ్మవారి కొలుపు ఉత్సవాలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజలను నిర్వహించి ముడుపులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారికి వివిధ రకాల కూరగాయలతో శాకాంబరి అలంకారం చేపట్టి పూజలను నిర్వహించారు. రాత్రి ఆలయం సమీపంలోని పుట్ట వద్ద పుట్ట బంగారం కథను ప్రారంభించారు.

సన్మానం



ఎంపీడీఓను సన్మానిస్తున్న నేతలు

వాకాడు: ఉత్తమ ఎంపీడీఓగా అవార్డు అందుకున్న ఎంపీడీఓ తోట గోపీనాథ్‌ను బుధవారం మండలంలోని వలంటీర్ల సంఘం ఘనంగా సన్మానించింది. వలంటీర్ సంఘం నాయకులు, సచివాలయ సిబ్బంది ఎంపీడీఓను సత్కరించి సేవలను కొనియాడారు. షేక్ ఖాజా, చెల్లా జనార్దన్, అట్ల సుధాకర్, సునీల్ పాల్గొన్నారు.

కొత్తపల్లిలో ఆధార్ క్యాంపు



ఆధార్ సేవలు నిర్వహిస్తున్న సిబ్బంది

దొరవారిసత్రం: కొత్తపల్లి గ్రామ సచివాలయంలో బుధవారం ప్రత్యేక ఆధార్ క్యాంపు నిర్వహించారు. 11 మంది కొత్త ఆధార్ కోసం ఎన్‌రోల్ చేసుకోగా 29 మంది వారి వారి ఆధార్లను అప్‌డేట్ చేసుకున్నట్లు స్థానిక పంచాయతీ కార్యదర్శి కుప్పస్వామి తెలిపారు.

విద్యాప్రమాణాల పెంపునకు చర్యలు



సమీక్ష నిర్వహిస్తున్న డెప్యూటీ డీఈఓ

గూడూరురూరల్: పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు చర్యలు తీసుకుంటున్నట్లు గూడూరు ఉప విద్యాశాఖాధికారి యూ.శివప్రకాష్‌రెడ్డి తెలిపారు. గూడూరులోని డెప్యూటీ డీఈఓ కార్యాలయంలో బుధవారం గూడూరు డివిజన్‌లోని 14 మండలాల ఎంఈఓలతో సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేపడుతున్న నాడు–నేడు ఫేజ్–1, ఫేజ్–2 పనులను పూర్తిచేసి పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతోపాటు ఉత్తీర్ణత శాతం పెరిగేలా కృషిచేయాలని పేర్కొన్నారు.

సంక్షేమంలో భాగస్వామ్యం కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

పెళ్లకూరు: సంక్షేమం, అభివృద్ధిలో ప్రజాప్రతినిధులందరూ భాగస్వామ్యం కావాలని ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది సంక్షేమం, అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న కాలనీలకు సంబంధించిన బిల్లులు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో నగరి నియోజకవర్గం పరిశీలకులు చిందేపల్లి మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ సురేష్ బాబు, తహసీల్దార్ రామయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, మండల ఉపాధ్యక్షురాలు ఇలకా సుధారాణి, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దాడి చేశారని మహిళ ఫిర్యాదు

చిల్లకూరు: చిన్నపాటి విషయమై తనతో పాటు తల్లిదండ్రులపై గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు దాడి చేసి గాయపరిచినట్లు ఓ మహిళ బుధవారం ఫిర్యాదు చేయడంతో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. లింగవరం గ్రామానికి చెందిన విజయ వీధి కొళాయి వద్ద నీళ్లు పట్టుకునే సమయంలో చిన్నపాటి వివాదం తలెత్తడంతో గ్రామానికి చెందిన ఐదుగురు ఆమె, తల్లిదండ్రులు మస్తానమ్మ, శ్రీరాములుపై దాడి చేసి గాయపరిచారని ఫిర్యాదులో పేర్కొనడంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నాభూమి.. నాదేశం కలశ పూజ



కలస పూజ నిర్వహిస్తున్న నేతలు, అధికారులు

వెంకటగిరిరూరల్: మండల పరషత్ కార్యాలయంలో నాభూమి– నాదేశం కలశపూజ బుధవారం ఎంపీపీ తంబిరెడ్డి తనూజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వెంకటగిరిరూరల్, డక్కిలి, బాలాయపల్లి మండలాల నుంచి సేకరించిన మట్టి, కలశాలకు ఎంపీపీ, డక్కిలి జెడ్పీటీసీ సభ్యురాలు కలిమిలి రాజేశ్వరి, ఎంపీప గోను రాజశేఖర్ పూజలు నిర్వహించి మట్టిని, కలశాలను తిరుపతి కలెక్టరేట్‌కు తరలించారు. ఎంపీడీఓ విజయలక్ష్మి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మస్తాన్, నేత శివారెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

వాకాడు: మండల కేంద్రంలో ఖాళీగా ఉన్న రెండు వలంటీర్ పోస్టులకు బుధవారం అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీఓ గోపీనాథ్ మాట్లాడుతూ వాకాడు–1, వాకాడు–2 సచివాలయాల పరిధిలో రెండు వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉన్నతాధికారులకు పంపామని, రెండు రోజుల్లో ఎంపికైన వారికి ఆర్డర్లు ఇస్తామని చెప్పారు.

దివ్యాంగులకు చేయూత



ట్రైసైకిళ్లు, వీల్ చైర్లు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

నాయుడుపేటటౌన్: మండలంలోని తిమ్మాజికండ్రిగ సమీపంలోని అమ్మ ఫౌండేషన్ ఆశ్రమం వద్ద వివిధ ప్రాంతాలకు చెందిన దివ్యాంగులకు నాయుడుపేట రోటరీ క్లబ్ సౌజన్యంతో చేయూత అందించారు. 10 మంది దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వీల్ చైర్‌లను పంపిణీ చేశారు. పారిశ్రామిక వేత్త పెసల జయరాజ గోపాల్‌కు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు గోపినాథ్, కార్యదర్శి రామ్మోహన్ పాల్గొన్నారు.

టంగుటూరికి ఘన నివాళి



గూడూరు కలెక్టరేట్‌లో టంగుటూరికి నివాళులర్పిస్తున్న ఆర్డీఓ కిరణ్‌కుమార్



9వ బెటాలియన్‌లో..

గూడూరురూరల్: ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని బుధవారం గూడూరులోని సబ్‌కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రకాశంపంతులు చిత్రపటానికి ఆర్డీఓ కిరణ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ బి.లీలారాణి పాల్గొన్నారు.

కోట: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో టంగుటూరి చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీపీ దాసరి అంజమ్మ, ఎంపీడీఓ భవాని, ఈఓపీఆర్డీ శ్రీనివాసులు, చేవూరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: స్థానిక మండల కార్యాలయంలో టంగుటూరికి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ శివభాస్కర్‌రావు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సైదాపురంలో..

సైదాపురం: స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ నాగినేని శ్రీనివాసులు, ఏఓ పురుషోత్తం పాల్గొన్నారు.



కోటలో..



రాపూరులో..

9వ బెటాలియన్‌లో..

వెంకటగిరిరూరల్: వల్లివేడు సమీపంలో ఉన్న 9వ బెటాలియన్‌లో టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు. కమాండెంట్ పి ప్రకాష్ పాల్గొన్నారు.

ఓజిలిలో..

ఓజిలి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రజనీకాంత్, ఏపీఓ ఉషారాణి, మండల పరిషత్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ సురేష్‌బాబు, తహసీల్దార్ రామయ్య, సర్పంచ్‌లు చెంచురామయ్య, రాంబాబు, ఎంపీటీసీ కుమారస్వామి పాల్గొన్నారు.



సైదాపురంలో..



ఓజిలిలో..



పెళ్లకూరులో..